# సాధారణ వ్యక్తి కోసం బ్యాంకింగ్

## 01

నేను బ్యాంక్ ఖాతాను ఎలా తెరవగలను?

ఇది చాలా తేలికైన పని. బ్యాంక్ ఖాతాను తెరవడానికి ఈ మధ్య తీయించుకున్న ఫొటోతో కూడిన 'గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువును' మీరు ఇవ్వాల్సి ఉంటుంది.

## 02

గుర్తింపు రుజువు 'మరియు చిరునామా రుజువు' గా ఏ డాక్యుమెంట్లని ఇవ్వాల్సి ఉంటుంది?

పాస్పోర్ట్, డ్రైవింగ్ లైసెన్స్, వోటరు ఐడెంటిటి కార్డ్, యుఐడిఏఐ జారీ చేసిన ఆధార్ కార్డ్ మరియు ఎన్ఆర్ఈజిఏ కార్డ్ – వీటిలో దేనినైనా గుర్తింపు రుజువుగా సమర్పించవచ్చును. ఈ డాక్యుమెంట్లలో మీ చిరునామా ఉన్నట్లయితే, అది గుర్తింపు రుజువుగా సమర్పించవచ్చును. ఈ డాక్యుమెంట్లలో మీ చిరునామా ఉన్నట్లయితే, అది గుర్తింపు 'రుజువు మరియు చిరునామా రుజువు' రెండుగా పనిచేస్తుంది.




## 03

నేను చెన్నైలో ఉంటున్నాను కాని నా చిరునామా రుజువు నా చిరునామాను న్యూఢిల్లీగా చూపిస్తున్నది, అయినప్పటికీ నేను చెన్నైలో ఖాతాను తెరవవచ్చునా?

అవును, ఖచ్చితంగా. మీ న్యూ ఢిల్లీ చిరునామా రుజువుతో పాటుగా వర్తమానాల ఉద్దేశ్యాలకు మీ చెన్నై చిరునామాను మీరు చూపవచ్చును.

## 04

గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువు బ్యాంకుకు ఎందుకు అవసరం?

వారి ఖాతాదారులను బ్యాంకు సక్రమంగా తెలుసుకున్నదని నిర్ధారించుకోవడానికి నో యువర్ కస్టమర్ (కెవైసి) లో భాగంగా బ్యాంకుకు మీ గుర్తింపు రుజువు మరియు చిరునామా రుజువు అవసరమవుతాయి.

## 05

నా గుర్తింపు రుజువు డాక్యుమెంట్లు ఏవి నా వద్ద లేకపోతే నేను ఏమి చేయాలి? ఇప్పటికీ నేను ఖాతాను తెరవవచ్చునా?

మీరు చేయవచ్చును. ఈ మధ్య దిగిన మీ ఫొటో సమర్పించి మరియు మీ సంతకం లేదా వేలిముద్రను బ్యాంకు అధికారి సమక్షంలో పెట్టి 'స్మాల్ అకౌంట్' అని పిలువబడే బ్యాంక్ ఖాతాను మీరు తెరవచ్చును. అయితే, ఈ 'స్మాల్ అకౌంట్స్' కొన్ని పరిమితులు, ఏ సమయంలోనైనా బ్యాంక్ బ్యాలెన్స్ రూ. 50,000 మించకూడదనే, ఒక సంవత్సరంలో మొత్తం క్రెడిట్లు రూ. 1,00,000 మించ కూడదనే మరియు ఒక నెలలో విత్‌డ్రావల్స్ మొత్తం రూ. 10,000/- మించకూడదనే లాంటివి ఉన్నాయి.

## 06

నా ఖాతాకు ఎలాంటి పరిమితులు ఉండకూడదని నేను కోరుకుంటున్నాను. నా గుర్తింపు రుజువు చూపడానికి నా వద్ద డాక్యుమెంట్ ఏది లేకపోతే, నేను బ్యాంకు ఖాతాను ఇప్పటికీ తెరవవచ్చునా?

అవును, ఇలా ఉన్నా మీరు బ్యాంక్ ఖాతాను తెరవవచ్చును, కాని మీరు తక్కువ ఒడుదుడుదుకులు రాగల ఖాతాదారుగా బ్యాంకు ద్వారా మదింపు చేయబడితే, ఈ తరువాతి డాక్యుమెంట్లలో దేనినైనా సమర్పించి మీరు తెరవవచ్చును.

(i) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విభాగాలు, స్టేట్యూటరీ / రెగ్యులేటరి అధికారులు, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్, షెడ్యూలు చేయబడిన వాణిజ్య బ్యాంకులు మరియు పబ్లిక్ ఫైనాన్షియల్ సంస్థల ద్వారా మీ ఫొటోతో జారీచేయబడిన గుర్తింపు కార్డు, లేదా

(ii) విధిగా అటెస్ట్ చేయబడిన మీ ఫొటోగ్రాఫ్‌తో ఒక గజెటెడ్ అధికారి ద్వారా జారీచేయబడిన లేఖ

KMBL / Aug 2023 / V 1.0